క్లుప్తంగా

తహసీల్దారు బాధ్యతల స్వీకరణ



ఫిరంగిపురం: మండల తహసీల్దారు జి.రాఘవేంద్రరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కొద్ది రోజుల క్రితం తహసీల్దారు పద్మజ ప్రత్తిపాడుకు బదిలీకావడంతో అక్కడ పనిచేస్తున్న రాఘవేంద్రరావు ఇక్కడకు బదిలీపై వచ్చారు. కార్యాలయం సిబ్బంది, డీటీ రాజా రమేష్ తహసీల్దారును కలిసి, అభినందనలు తెలిపారు.

నిత్యావసరాలు అందజేత

తాడేపల్లిరూరల్ : మంగళగిరి పట్టణ పరిధిలోని ఎటువంటి ఆసరా లేకుండా ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధురాలికి మంగళగిరి ఖిద్మత్ టీమ్ మంగళవారం నిత్యావసరాలు అందజేసింది. కొప్పురావూరు కాలనీకి చెందిన వృద్ధురాలి భర్త ఇటీవల మృతి చెందడం, ఆమె ఆర్థిక పరిస్థితి బాగా లేక అనారోగ్యంతో బాధ పడుతుండటంతో సాయం చేసినట్లు ఖిద్మత్ టీమ్ సభ్యుడు షఫీ తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లించాలి

ఫిరంగిపురం: బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది నెలలుగా జీతాలు రాక తాము ఇబ్బందులుపడుతున్నామని చెప్పారు. జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ అధ్యక్షుడు రామారావు, కార్మికులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు తగదు

ఎంటీఎంసీ కమిషనర్ నిర్మల్ కుమార్



తాడేపల్లిరూరల్ : కొంతమంది ఎంటీఎంసీ కార్యాలయంపై అసత్య ప్రచారాలు సోషల్ మీడియాలో చేస్తున్నారని, వాటిని ఎవరూ నమ్మవద్దని ఎంటీఎంసీ కమిషనర్ నిర్మల్ కుమార్ అన్నారు. మంగళవారం మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థల పరిధిలో వార్డు సచివాలయంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగికి కార్పొరేషన్ కార్యాలయంలో కొంతమంది కాపుకాస్తున్నారని, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారన్నారు. ఆమె సెలవులో ఉన్నప్పటికీ ఆ సెలవు కాలం అంతటికీ జీతం క్లెయిమ్ చేసుకోవడానికి కొంతమంది సహకరించారంటూ వచ్చిన పోస్టులలో వాస్తవం లేదన్నారు. మెడికల్ లీవ్ విషయంలో, ఇతర సర్వీస్ అంశాల్లో ప్రతీది రూల్ ప్రకారం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధలన ప్రకారం ప్రతి ఒక్కరికి జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు.


అంత్యక్రియలకు ఎమ్మెల్యే ఆర్కే ఆర్థిక సాయం

తాడేపల్లిరూరల్ : ఎంటీఎంసీ పరిధిలోని రత్నాల చెరువు 21వ వార్డులో అనారోగ్యంతో మృతి చెందిన వృద్ధురాలి అంత్యక్రియలకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆర్థిక సాయం ప్రకటించారు. మంగళగవారం స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు మల్లవరపు సుధారాణి వృద్ధురాలు బొర్రా నాగేంద్రం కుటుంబానికి రూ.10 వేలు నగదు అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు బొట్టు రవి, డీఎం శ్రీను ఉన్నారు.

రేపట్నుంచి ఉచిత యోగ శిక్షణ శిబిరం ప్రారంభం

తాడేపల్లిరూరల్ : మంగళగిరి పట్టణ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఆవరణలో శ్రీ రాధాకృష్ణ యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుంచి ఉచిత యోగ శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు యోగ సేవా కేంద్రం వ్యవస్థాపకులు, ప్రధాన యోగాచార్యులు పడమట రాధాకృష్ణ యోగి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు వారాల పాటు జరిగే ఈ ఉచిత యోగ శిక్షణా శిబిరంలో యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన శిక్షణ ఇవ్వనున్నామని పేర్కొన్నారు. 8 నుంచి 80 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న స్త్రీ, పురుషులు యోగ శిక్షణ పొందవచ్చని తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



మేడికొండూరు: మండల పరిధిలోని సరిపూడి, విశదల గ్రామాల మధ్య రోడ్డుకు తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త మేకతోటి సుచరిత మంగళవారం శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధి పనుల్లో భాగంగా రూ. 4.45 కోట్ల వ్యయంతో సరిపూడి, విశదల గ్రామల మధ్య రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 67 లక్షల వ్యయంతో సరిపూడి, మందపాడు గ్రామాల మధ్య రోడ్డు మరమ్మతుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల సంజీవ రెడ్డి, గ్రామ కన్వీనర్ దొడ్డా సాంబిరెడ్డి, ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్, మండల కన్వీనర్ తాళ్లూరి వంశీకృష్ణ పాల్గొన్నారు.

పేద ప్రజల అభ్యున్నతే వైఎస్సార్ సీపీ ప్రాధాన్యత

- వైఎస్సార్ ఆశయ సాధనకు పాటుపడాలి
- ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే
- ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు



మంగళగిరి కొత్త బస్టాండ్ సెంటర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే ఆర్కే, సమన్వయకర్త లావణ్య, మాజీ ఎమ్మెల్యే కమల నివాళి

తాడేపల్లిరూరల్ : పేద ప్రజల అభ్యున్నతికే వైఎస్సార్ సీపీ పుట్టిందని, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తోందని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మురుగుడు లావణ్యతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడారు. వైఎస్సార్ సీపీ పుట్టి నేటికి 13 సంవత్సరాలు నిండి 14వ వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు. అప్పటి నుంచి పేద ప్రజల హక్కుల కోసం పార్టీ పోరాడిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో పేదల కష్టాలు తెలుసుకుని, నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ మరెన్నో ఆవిర్భావ దినోత్సావాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మంగళగిరి పట్టణ పరిధిలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్సార్, బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, తలకోటి స్వరూపరాణి, సంకె సునీత, రంగిశెట్టి పెద్దబ్బాయి, మల్లవరపు సుధారాణి, జేసీఎస్ కన్వీనర్ ఎండీ ఫిరోజ్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

తాడేపల్లిలో..

క్రిస్టియన్‌పేటలోని తాడేపల్లి పట్టణ, రూరల్ పార్టీ కార్యాలయాల్లో వైఎస్సార్ సీపీ పట్టణ రూరల్ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, అమరా నాగయ్య ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి ఎంటీఎంసీ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు దొంతిరెడ్డి వేమారెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించి, వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. ప్రధాన రహదారిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి, నివాళులర్పించారు. జిల్లా జేసీఎస్ కన్వీనర్ డేవిడ్ రాజు, తాడేపల్లి పట్టణ జేసీఎస్ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, గుంటూరు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, మంగళగిరి జేసీఎస్ కన్వీనర్ వివేకానందరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో...

స్థానిక పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు శృంగారపాటి రత్నం ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.



తాడేపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కటింగ్..



క్రిస్టియన్ పేటలో అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహానికి నివాళి..



తాడికొండలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పలువురు నాయకులు



కేక్ కట్ చేస్తున్న రైతులు, రైతు కూలీ నాయకులు

ముఖ్య అతిథులు ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కటింగ్ నిర్వహించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు రజనీకాంత్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రైతులు, రైతు కూలీల ఆధ్వర్యంలో

తాడేపల్లిరూరల్ : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పెనుమాకలో రైతులు, రైతు కూలీల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసి వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ, రూరల్ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, అమరా నాగయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కేక్ కటింగ్ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా జేసీఎస్ కో-ఆర్డినేటర్ ఈదులమూడి డేవిడ్ రాజు, మంగళగిరి కన్వీనర్ మున్నంగి వివేకానందరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ మేకా శివారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు దామేశ్వరరెడ్డి, బొక్కా ప్రసన్న,మేకా అంజిరెడ్డి, బోనం రవీంద్ర, బషీర్, మేకా ప్రభాకర్ రెడ్డి, పులి భుజంగరావు, చిన్న సుభాని, ఆనందరావు, రవి, ముప్పెర శేషు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే అజెండా

తాడికొండ: ప్రజా సంక్షేమమే అజెండాగా అన్ని వర్గాలకు మేలు చేసింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఎమ్మెల్యే, తాడికొండ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మేకతోటి సుచరిత అన్నారు. మంగళవారం తుళ్ళూరులో వైఎస్సార్ సీపీ నాయకుడు శృంగారపాటి సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతం, పార్టీ భేదం లేకుండా అన్ని వర్గాలకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న నవరత్నాల పథకాలు ఒక్క ఏపీలోనే కాకుండా దేశానికే ఆదర్శంగా నిలిచాయని, కేంద్ర ప్రభుత్వ నివేదికలు వెల్లడించడం జగనన్న చిత్తశుద్ధి పాలనకు నిదర్శనమన్నారు. 14 సంవత్సరాలు అధికారం అనుభవించిన చంద్రబాబు పేదలకు చేసిన మేలు ఒక్కటీ లేదని, సొంత మామకు వెన్నుపోటు పొడిచి పార్టీని లాక్కున్న చంద్రబాబు పార్టీ అభివృద్ధి పక్కన బెట్టి అవినీతే అజెండాగా దోచుకుతిన్నాడన్నారు. వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు కొప్పుల శేషగిరిరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా వెంకట శివారెడ్డి, రాష్ట్ర యువజన విభాగం నాయకులు చలివేంద్రం సురేష్, తుమ్మూరు రమణారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బండి ప్రసాద్, కాకర్ల నాగేశ్వరరావు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడికొండలో..

తాడికొండలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో భాగంగా సర్పంచ్ తోకల సరోజినీ, మండల పార్టీ అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వర రెడ్డి, సొసైటీ చైర్మన్ షేక్ నగీనా తదితరులు పాల్గొని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తాడికొండ చింతచెట్టు సెంటర్, జెండా చెట్టు, బస్టాండ్, రావి చెట్టు కూడలి, రెడ్ల బజారు, కంతేరు రోడ్డు మసీదు వద్ద ఉన్న వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహాల వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ సొసైటీ చైర్మన్‌లు వంగా పోలా రెడ్డి, రాచకొండ సాంబశివరావు, గ్రామపార్టీ అధ్యక్షుడు షేక్ జుబేర్, విశ్రాంత బ్యాంకు రీజనల్ మేనేజర్ తిరుపతిరెడ్డి, పలువురు ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావోత్సవం

ఫిరంగిపురం: జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం పార్టీ మండలాధ్యక్షుడు మార్పులశివరాడ్డి. పట్టణ అధ్యక్షుడు కె.చిన్నప్పరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేదల అభ్యున్నతి కోసం సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఎంతో కృషిచేశారన్నారు. అనంతరం టీడీపీ, జనసేన నాయకుల వ్యాఖ్యలకు మృతి చెందిన గీతాంజలికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో చిట్టా అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ జి.చంద్రం, పాలపాటి రఘు, బి.అంజిరెడ్డి, హేమలతారెడ్డి, వై.యల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబాని, కృష్ణమోహన్, రామమోహన్ రెడ్డి, మస్తాన్‌వలి, ఎ.రత్నం, చంద్రశేఖరరెడ్డి, మీరావలి, టి.కృష్ణ, మౌళాలి, కె,.రామారావు, ప్రకాష్, కె.అప్పిరెడ్డి, ఆర్. రంజన్‌బాబు, వి.రాము, చిన్నయ్య, టి. డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ధ్యేయంగా జగనన్న పాలన

- ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, ఏపీ ప్రభుత్వ సలహాదారు బ్రహ్మానందరెడ్డి
- వైఎస్సార్ చేయూత నగదు చెక్కుల పంపిణీ



నమూన నగదు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుచరిత, సలహాదారు బ్రహ్మానందరెడ్డి

తాడికొండ: మహిళాభివృద్ధి, మహిళా సాధికారతే ధ్యేయంగా ఏపీలో జగనన్న పాలన కొనసాగుతుందని, జరిగిన ప్రతి సంక్షేమ కార్యక్రమంలోనూ మహిళల పేరిట అందించిన సంక్షేమ పథకాలే ఇందుకు నిదర్శనమని ఎమ్మెల్యే, తాడికొండ సమన్వయకర్త మేకతోటి సుచరిత అన్నారు. మంగళవారం తుళ్ళూరు మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. 58 నెలల పరిపాలనలో అక్క చెల్లెమ్మల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముందుగు వేశారనేందుకు గత ప్రభుత్వాలకు భిన్నంగా అందించిన పథకాలే నిదర్శనమన్నారు. మహిళల పేరిట ఇళ్ల పట్టాలిచ్చి అందులో పక్కా గృహాల నిర్మాణానికి రుణం అందించిన జగనన్న ఆ స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి, పైసా ఖర్చు లేకుండా మహిళలకు ఆస్తి పత్రాలు అందజేయడం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏపీలో అందిస్తున్న సంక్షేమ పాలనపై దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలు చర్చించుకుంటున్నాయన్నారు. టీడీపీ నాయకులు ఎన్నికల సమయంలో వచ్చి అలవి కానీ హామీలు, మాటలు చెప్పి వెళ్తారని, గెలిస్తే తప్ప మళ్ళీ ఎన్నికల వరకు కనిపించకుండా పారిపోతారన్నారు. అనంతరం తుళ్లూరు మండలంలోని 3,115 మంది మహిళలకు రూ. 4.84 కోట్ల విలువ చేసే నమూనా నగదు చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొప్పుల శేషగిరిరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా వెంకట శివారెడ్డి, సొసైటీ చైర్మన్ నాయుడు నాగేశ్వరరావు, వివిధ విభాగాల నాయకులు తుమ్మూరు వర ప్రసాద్ రెడ్డి, తుమ్మూరు రమణారెడ్డి, శృంగారపాటి సందీప్, ఆరపల్లి జోజి, జెజ్జం రాంబాబు, సుంకర శ్రీను, చనుమోలు రామారావు, పాలకాయల శేషగిరిరావు, గద్దం జయరాం, ఎంపీడీవో శివన్నారాయణ, ఏపీఎం చినవీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

తాడికొండ సమన్వకర్త, ఎమ్మెల్యే సుచరిత



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుచరిత

మేడికొండూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత అన్నారు. మండల పరిధిలోని యలవర్తిపాడు గ్రామంలో రూ. 43.60 లక్షల వ్యయంలో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మేకతోటి సుచరిత మాట్లాడుతూ సీఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు. దానికి సాక్ష్యం గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలేనని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సేవలు అందించడంతోపాటు, మందులు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొగలి విజయలక్ష్మి, చాపరాల కృష్ణ మోహన్, ఎంపీపీ స్వప్న రాజేష్, మండల కన్వీనర్ తాళ్లూరి వంశీకృష్ణ, ఎంపీటీసీ పాలడుగు ముంతాజ్, గాజుల సుబాని, మోహన్‌రావు, లూథరన్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

మేడికొండూరు: రాష్ట్రంలో ప్రతి ఇంటికి మెరుగైన వైద్యం అందించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత అన్నారు. మండల పరిధిలోని మంగళగిరిపాడు గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ నూతన భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ షేక్‌రబ్బాని అధ్యక్షత వహించారు. జెడ్పీటీసీ కందుల సిద్దయ్య, ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్, ఎంపీటీసీ సభ్యుడు షేక్‌బాజీ, మండల కన్వీనర్ తాళ్లూరి వంశీకృష్ణ, కొండెపోగు సాంబ్రాజ్యం, గండికోటి రసూల్, ముత్యాల బాలస్వామి, కె.చెన్నయ్య, శాంతయ్య, కె.కిషోర్, కె.అర్జున్‌రావు, టి.మురళి, కె.అజయ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలో టెన్త్ విద్యార్థులు



ఫిరంగిపురం: పట్టుదలతో చదివి, ఉన్నత ఫలితాలు సాధించవచ్చని అందుకు భగవంతుడి సహకారం అందుతుందని ఫాదర్ పి.బాలస్వామి అన్నారు. మండల కేంద్రంలోని బాల ఏసుదేవాలయం ప్రాంగణం వద్ద గ్రామంలోని సెయింట్ ఆన్స్, సెయింట్ పాల్స్, అల్లంవారిపాలెం జెడ్పీ హైస్కూల్, సెయింట్ జోసఫ్ పాఠశాలల పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. విచారణ గురువులు వారికి భగవంతుడి ఆశీస్సులు అంది, ఉత్తీర్ణత సాధించాలని ప్రార్థించారు, పాఠశాలల హెచ్ఎంలు సిస్టర్ కె.నిర్మలామేరి, ఒట్టి థెరీసమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు థామస్‌రెడ్డి, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాల కోసం పనిచేయాలి

తాడేపల్లిరూరల్: బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని వైఎస్సార్‌సీపీ నాయకులు కత్తెర సురేష్, ఎంటీఎంసీ అధ్యక్షుడు దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. దుగ్గిరాల మండలపరిధిలోని పెదకొండూరులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మంగళవారం రాత్రి స్థానిక ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణతో కలసి ఆవిష్కరించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, ఎంపీటీసీ సభ్యులు కొండూరు సుమన్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు శృంగారపాటి రత్నం, జిల్లా బీసీ సెల్ నాయకులు దానబోయిన వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వద్దేశ్వరపు రజనీకాంత్, విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి వర్గానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం

ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే



కమ్యూనిటీ హాల్ శంకుస్థాపనలో ఎమ్మెల్సీ హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే

తాడేపల్లిరూరల్ : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో అన్ని వర్గాలకు సంబంధించిన కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నట్లు, ఇప్పటికే కొన్ని పూర్తయ్యాయని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే అన్నారు. మంగళవారం మంగళగిరి పట్టణ పరిధిలో లక్ష్మీ నరసింహస్వామి కాలనీలో వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద కార్పొషన్‌కు చెందిన 9 సెంట్ల స్థలంలో దేవాంగుల కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రమిస్తున్నారన్నారు. రాజధాని ప్రాంతమైన మంగళగిరి, తాడేపల్లిలో పేదలకు నిత్యం అండగా ఉంటున్నారన్నారు. సామాజిక వర్గాల వారీగా అనేక కమ్యూనిటీ హాళ్లు నిర్మించామని, దానిలో భాగంగా కార్పొరేషన్ స్థలాల్లో దేవాంగుల, నాయీ బ్రాహ్మణ, బోయ, వాల్మీకి, వడ్డెర, దళిత కమ్ క్రైస్తవుల సామాజిక వర్గాలకు కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, ఆయా సామాజిక వర్గాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

50ఏళ్ల సమస్యకు పరిష్కారం...

1958లో నవులూరు మక్కెవారి పేటలో ఏర్పాటు చేసిన 33 కేవీ విద్యుత్ లైన్లు నివాస స్థలాల మధ్యలో నుంచి వెళ్తున్నాయి. స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండటంతో ఎమ్మెల్యే ఆర్కే సమస్యను విద్యుత్‌శాఖ అధికారులతో చర్చించారు. విద్యుత్ లైన్లు మార్చేందుకు అనుమతులు తీసుకొచ్చారు. కొత్త లైను ఏర్పాటుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. శిలాఫలకం ఆవిష్కరించారు. దీంతో స్థానికులు ఎమ్మెల్యే ఆర్కేకు కృతజ్ఞతలు తెలిపారు.

తల్లికి చెంతకు మతిస్థిమితం లేదని యువకుడు



తల్లితో మతిస్థిమితం లేని యువకుడు

ఫిరంగిపురం: మతిస్థిమితంలేని యువకుడిని అతడి తల్లికి పోలీసులు అప్పగించిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాల మేరకు.. అమీనాబాద్ గ్రామంలో శనివారం అర్ధరాత్రి ఓ యువకుడు సంచరిస్తుండటంతో అతడిని గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. దీంతో అతడు మతిస్థిమితం లేని విధంగా ప్రవర్తిస్తుండటంతో.. సీఐ వీరేంద్రబాబు ఆరా తీశారు. అతడి పేరు బి.సూరిబాబుగా, శ్రీకాకుళం జిల్లా గుజరాత్ పేటకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఫిరంగిపురం స్టేషన్‌కు వచ్చిన సూరిబాబు తల్లి ఆదిలక్ష్మి..తన కుమారుడు మతి స్థిమితం లేకపోవడంతో ఇంటి నుంచి వెళ్లిపోయాడని అప్పటి నుంచి అతని కోసం వెతుకుతున్నామని తెలిపింది. ఈ మేరకు ఆమె సమాచారంతో కేసు నమోదు చేసి, సూరిబాబును తల్లికి అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

ముగిసిన ఆంగ్ల విభాగ అంతర్జాతీయ సదస్సు



ప్రొఫెసర్ ప్రాంతిక్ బెనర్జీని సత్కరిస్తున్న డాక్టర్ సునాలిని

తాడేపల్లిరూరల్ : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న ఆంగ్ల విభాగ అంతర్జాతీయ సదస్సు మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగపూర్ కళాశాల ఇంగ్లీష్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రాంతిక్ బెనర్జీ విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బెనర్జీ మాట్లాడుతూ హైడ్రోకార్బన్ యుగంలో చమురు కథనాలు, న్యూయార్క్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ నికోలస్ బిర్న్స్ సాహిత్యంలో సంపూర్ణత, నిరంకుశత్వం గురించి విద్యార్థులకు వివరించారు. రాజ్‌కోట, సౌరాష్ట్ర విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ కమల్ మెహతా ది రిలవెన్స్ ఆఫ్ ది అప్లికేషన్ ఆఫ్ ఇండియన్ క్లాసికల్ లిటరరీ థియరీపై ప్రసంగించారు. సమకాలీన సిద్ధాంతాలు నిర్దిష్టమైన భావజాలం అని, జార్జ్ ఆర్వెల్ యొక్క యానిమల్ ఫామ్ నవలను ఒక ఉదాహరణ అని అన్నారు. ఈ సందర్భంగా యూనివర్శిటీ ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ కె.వి. దివ్య మాట్లాడుతూ ఆంగ్లభాష సాహిత్యాన్ని విద్యార్థులకు సులువైన పద్ధతులతో బోధించాలని అన్నారు. అనంతరం నాగపూర్ కళాశాల ఇంగ్లీష్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రాంతిక్ బెనర్జీ కెఎల్‌యూ ఆచార్యులు ఘనంగా సత్కరించారు. వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎస్. వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, ఎఫ్ఈడీ డైరెక్టర్ డాక్టర్ ఎ. జగదీష్, కో-ఆర్డినేటర్ డాక్టర్ శివగంగ ప్రసాద్, జోధ్‌పూర్‌కు చెందిన జై నారాయణ్ వ్యాస్, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ ఎడ్యుకేషన్ అండ్ సోషల్ సైన్సెస్ డాక్టర్ కల్పనా పురోహిత్, యూనివర్శిటీ ఆచార్యులు పాల్గొన్నారు.

దాతకు సన్మానం

తాడేపల్లిరూరల్ : మంగళగిరి రూరల్ పరిధిలోని చినకాకాని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మరమ్మత్తులకు సహకరించిన దాతను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. హెచ్ఎం శాంతమ్మ, విద్యాకమిటీ చైర్మన్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో తరగతి గది వరండా ఫ్లోరింగ్ పూర్తిగా దెబ్బతిన్నదని, నేరెళ్ళ కన్‌స్ట్రక్షన్స్ అధినేత నేరెళ్ళ మురళి దృష్టికి తీసుకు వెళ్లామని చెప్పారు. స్పందించిన ఆయన వెంటనే రూ.2.50లక్షల వ్యయంతో పాఠశాల తరగతి వరండా ఫ్లోరింగ్‌ను బాగుచేయించారని తెలిపారు.

రోడ్డు సమస్యకు ఎమ్మెల్యే ఆర్కే పరిష్కారం



తాడేపల్లిరూరల్ : మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని దుగ్గిరాల మండలం మంచికలపూడి - కంఠంరాజు కొండూరు పంటపొలాల్లో ఉన్న రోడ్డుకు మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి తన సొంతనిధులతో మంగళవారం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. మంచికల పూడి నుంచి కంఠంరాజు కొండూరు పొలిమేర వరకు 2.5 కీమీ పొడవున 100 ఎకరాల్లో పంట భూములు ఉన్నాయి. ఆ పొలాలలోకి రైతులు వెళ్లేందుకు పంటను తరలించేందుకు సరైన రహదారి లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన రూ.7 లక్షలు కేటాయించి డొంకరోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.